# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 05 మే , 2024 | పేజీలు : 08


## అప్పడే పుట్టిన పాపను వదిలేసిన కసాయి తల్లి



**ప్రజాపక్షం/దామెర :** హన్మకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ గ్రామ శివారులో రోడ్డు పక్కన అప్పుడే పుట్టిన పాపను వదిలేసి వెళ్లిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ఊరుగొండ గ్రామ శివారులోని రోడ్డు పక్కన పొదల్లో అప్పుడే పుట్టిన ఆడ శిశువును వదిలేసి వెళ్లగా స్థానికులు పోలీసులు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న శాయంపేట సీఐ రంజీత్, దామెర ఎస్సై కొంక అశోక్ వెంటనే 108కి సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బంది ఈఎంటీ వేణు, పైలట్ మట్టిన్, దామెర 108 సిబ్బంది సురేందర్, సాంబమూర్తిలు స్థానిక మహిళల సాయంతో పాపను ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌కు తరలించి ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కాగా వైద్య సేవలందించిన వైద్యులు ప్రస్తుతం పాప ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు నిర్ధారించినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పుల కుంపటి

### ఉమ్మడి వరంగల్ జిల్లాలో 46 డిగ్రీల ఉష్ణోగ్రత
### వడదెబ్బకు గురై జిల్లాలలో ముగ్గురు మృతి

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** ఈ వేసవిలో ఎన్నడూలేని విధంగా జిల్లాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. మండుతున్న ఎండలతో పట్టణాలు,గ్రామాలు అనే తేడా లేకుండా అంతటా నిప్పుల కొలిమిలా మారింది. ఉదయం నుండే భానుడు ఉగ్ర రూపం దాల్చుతుండడంతో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మండుతున్న ఎండలతో జనం బయటికి రావాలంటేనే భయపడుతున్నారు. ముఖ్యంగా గత వారం,పది రోజులుగా ఎండలు తీవ్ర రూపం దాల్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గడిచిన మూడు వారాలుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. జిల్లాలో సోమవారం పలు చోట్ల 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. వరంగల్ జిల్లాలో అత్యధికంగా 46.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ములుగులో 45.4, జనగామలో 45.3, హన్మకొండలో 45.1 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 45.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. అలాగే మహబూబాబాద్ జిల్లా మరిపెడలో, హన్మకొండ జిల్లా కాజీపేటలో, భూపాలపల్లి, జనగామ,ములుగు జిల్లాలలోని పలు ప్రాంతాలలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. వేసవి తీవ్రత పెరగడంతో జిల్లా యంత్రాంగాలు అప్రమత్తమయ్యాయి. ఎండలు మరింత ముదిరే అవకాశం ఉండడంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులు, వైద్యులు సూచిస్తున్నారు. గడిచిన ఏప్రిల్ నెలలోనూ ఎండల తీవ్రత



ఇలాగే ఉందని, మేలో మరింత ఉష్ణోగ్రతలు పెరిగాయని చెబుతున్నారు. మే ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే మే నెలాఖరుకు పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉదయం 7 గంటల నుండే భానుడి ప్రతాపం కనిపిస్తుండడంతో బయటికి పనులకు వెళ్లే వారు, వ్యవసాయ దారులు 11 గంటల వరకే తిరిగి ఇంటి ముఖం పడుతున్నారు. పట్టణాలలో వివిధ పనులపై బయటికి వెళ్లేవారు, ఉద్యోగులు ఉదయం 10 గంటలకు బయటికి వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఇప్పటికే వేసవి ఎండల తీవ్రత కారణంగా ప్రతీ ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు సూచిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు అత్యవసరమైతే తప్పా బయటకు రాకూడదని, ఒక వేళ బయకు వచ్చినా తప్పనిసరిగా గొడుగు, టోపీ లేదా కండువా ధరించే విధంగా అవగాహన కల్పించాలని వైద్యులు సూచిస్తున్నారు. తీవ్రమైన ఎండల కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు వడదెబ్బతో మృతి చెందారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ధర్మారం గ్రామానికి చెందినరైతు వేల్పుల శ్రీనివాస్ వ్యవసాయ పనుల నిమిత్తం చేను వద్దకు వెళ్లి వడదెబ్బతో మృతి చెందగా జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన దమెర సాయిలు వడదెబ్బకు గురై మృతి చెందారు. అలాగే శనివారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గాంధీనగర్‌కు చెందిన ఆవుల కనకయ్య ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురి కాగా కుటుంబసభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. మరోవైపు గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేసే కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఎండలకు విలవిలలాడుతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా ఎండతీవ్రతకు కూలీలు విలవిలలాడుతున్నారు. ఈ క్రమంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ముందు జాగ్రత్తగా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనిచేసే ప్రదేశాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సీఎస్‌సీ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, ఉపాధి హామీ పని ప్రదేశాల్లో ఏఎన్ఎం, ఆశా వర్కర్ల దగ్గర సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు సూచించారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి తాగునీటి ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. ఈజీఎస్ వర్కర్లు ఉదయం 6.00 గంటల నుంచి 11.00 గంటల వరకు చేసేవిధంగా వర్కర్లను మోటివేట్ చేయాలని, పనిచేసే ప్రదేశంలో టెంట్, నీటి వసతి తప్పనిసరిగా కల్పించాలని సూచిస్తున్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/పర్వతగిరి :** పర్వతగిరి మండల జడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు సుమారు 50 మంది వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కడియం కావ్య గెలుపుకై ఎంఎల్ఏ కేఆర్ ఇంటింటి ప్రచారం

వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలో వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈనెల 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మైసా సురేష్, మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కౌన్సిలర్ సుధీర్, సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, కృష్ణరెడ్డి, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, పోశాల వెంకన్న, సిలువేరు శ్రీధర్, శ్రీపాద సతీష్, టౌన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూటకపు ఎన్‌కౌంటర్లను అరికట్టాలి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** మావోయిస్టుల భూటకపు ఎన్‌కౌంటర్లను వెంటనే ఆపియాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని కాంకేర్ నారాయణపూర్ సరిహద్దులో జరిగిన మావోయిస్టుల ఎన్‌కౌంటర్ కోఆర్డినేటర్ ఆఫ్ డెమోక్రటిక్ రైట్స్ ఆర్గనైజేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఏప్రిల్ 16న ఛత్తీస్‌ఘడ్‌లోని కంకేర్ నారాయణపూర్ సరిహద్దు దగ్గర భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులను చంపేశాయి. ప్రభుత్వ సంస్థలు ఈ మావోయిస్టుల హత్యను ఎన్‌కౌంటర్‌గా పేర్కొన్నప్పటికీ భద్రతా దళాలకు ఎలాంటి నష్టం లేదా తీవ్రమైన గాయాలు లేకపోవడం, మరోవైపు 29 మంది మృతిచెందడం చూస్తే ఇది ఏకపక్ష దాడి అని ఎవరికైనా అనుమానం కలుగుతుందన్నారు. 2017 తరువాత జరిగిన అతిపెద్ద నక్సల్ వ్యతిరేక చర్య గురించి ప్రధాన స్రవంతి మీడియాలో వచ్చిన నివేదికలు ఈ హత్యలకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ ఇది ఎన్‌కౌంటర్ కాదని నిస్సందేహంగా నిరూపించాయన్నారు. మృతుల్లో 15 మందికి పైగా మహిళలు ఉన్నారని మీడియా పేర్కొంది. వీరిలో చాలా మంది గ్రామాల్లో నివసిస్తున్న మావోయిస్టుల కేడర్ అని మావోయిస్టులకు ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తుండవచ్చని పోలీసులు అంటున్నారు. అయితే నిరుపేద ఆదివాసీ మహిళలు భద్రతా బలగాల ఆకృత్యాలకు పదే పదే గురికావడాన్ని గతంలో చూశామన్నారు. మండలంలోని వంగర గ్రామంలో తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ ఏప్రిల్ 2న 8 గంటల పాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో ఒకరు కమ్లీ కుంజమ్, కమ్లీకి చెవుడు ఉందని, సరిగ్గా మాట్లాడలేదని ఆమె తల్లి సోమ్లీ చెపుతున్నారు. ఆమె మాటల్లో నా కుమార్తె వినలేదు. ఆమె చెవిటిది. ఆమె సరిగ్గా మాట్లాడలేదు కూడా. మావోయిస్టులకు ఎలా సాయం చేస్తుందన్నారు.. మావోయిస్టు, ప్రభుత్వ భద్రతా బలగాల మధ్య దీర్ఘకాలంగా జరుగుతున్న ఘర్షణ బస్తర్‌లోని ఆదివాసీలను, మహిళలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఆదివాసీ మహిళలపై భద్రతా బలగాలు లైంగిక, శారీరక హింసకు పాల్పడ్డాయని అనేక సార్లు ఆరోపణలు వచ్చాయి. రాజ్య పోలీసు సిబ్బంది




దిపై 16 మంది మహిళలపై అత్యాచారం, లైంగిక, శారీరక వేధింపులకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలు ప్రాథమికంగా నిజమని 2017లో జాతీయ మానవ హక్కుల కమిషన్ గుర్తించిందన్నారు. బీజాపూర్ జిల్లాలోని తన ఇంట్లోనే భద్రతా బలగాలు తనపై అత్యాచారం చేశాయని 2018లో 23 ఏళ్ల ఆదివాసీ మహిళ చెప్పిందన్నారు. ఈ ఏడాది 6 నెలల పసికందు తుపాకీ గుండు తగిలి చనిపోయింది. మావోయిస్టులు ఆ శిశువుని హత్య చేశారని పోలీసులు అంటుంటే చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా నిరసన తెలియచేస్తున్న వారిపై పోలీసులు దాడులు చేశారన్నారు. గత ప్రభుత్వాలు అన్నీ మావోయిస్టులను శాంతి భద్రతల సమస్యగా చూస్తూ గతంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ వంటి విభిన్న ప్రయత్నాల ద్వారా మావోయిస్టులను నిర్మూలించడానికి ప్రయత్నించాయన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ సమాధాన్ ప్రహార్‌ను ప్రారంభించింది. ప్రస్తుత ఆపరేషన్ కగార్‌ను ఆపరేషన్ సమాధాన్ ప్రహార్‌కు పొడిగింపుగానే చూడాలి. 2023 డిసెంబరులో ఛత్తీస్‌ఘడ్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భద్రతా దళాల చర్యలు తీవ్రతరమయ్యాయి. 2024లో పోలీసు నివేదికల ప్రకారం 79 మంది మావోయిస్టులు మృతిచెందారు. సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం సాయుధ బలగాలను ఉపయోగించడాన్ని ఖండిస్తున్నామన్నారు. సాయుధ బలగాలను వెంటనే బ్యారక్‌లకు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మావోయిస్టులను నియంత్రించే పేరుతో ఆదివాసీల ఎన్‌కౌంటర్ హత్యలు, ఆదివాసీ మహిళల వేధింపులను ఆపివేయాలన్నారు. బలగాల కార్యనిర్వహణ పద్ధతిపై దృష్టి సారించేందుకు కాలపరిమితితో కూడిన ఉన్నత స్థాయి న్యాయ కమీషన్‌ను ఏర్పాటుచేయాలన్నారు.

# బెల్లం తరలిస్తున్న వ్యక్తుల పట్టివేత

ప్రజాపక్షం/నెక్కొండ : పోలీసుల తనిఖీల్లో రెండు ద్విచక్ర వాహనాలపై నాటుసారాకు ఉపయోగించే బెల్లం పటిక ముడి సరుకు తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలర ప్రకారం సంగెం మండలానికి చెందిన గూగుల్ సునీత భర్త రవీందర్, బీఆర్ఎం తండాకు చెందన మరో వ్యక్తి శ్రీకాంత్ తండ్రి రవి వీరితో పాటు చెన్నారావుపేట మండలానికి చెందిన బానోత్ విజయకుమార్, ఈ ముగ్గురి నుండి ఒక క్వింటాల్ 60 కిలోల బెల్లం, పటిక రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇసుక వసూలు రాజా



ప్రజాపక్షం/ఏటూరు నాగారం : ఇసుక లారీల వద్ద నుండి అక్రమంగా వసూల్ రాజాలు ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మానసపల్లి శివారులో గల పట్టా ల్యాండ్‌ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక సూరులు ఏకంగా ఇసుక క్వారీలోని తిష్ట వేసి క్వారీలో ఏసీ కార్లో కూర్చొని ఇసుక లోడింగ్ చేయడానికి రూపాయలు 3500, బలవంతంగా వసూలు చేస్తూ, ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ, లోడింగ్ చేయడం లేదని, డబ్బులు ఇచ్చినటు వంటి వారికి పేపర్ మీద రాసి సంతకం చేసి రషీదు ఇస్తున్నారని పలువురు లారీ డ్రైవర్లు ఇసుక సురులపై మండిపడుతున్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులుగా మహాత్మా

ప్రజాపక్షం/హన్మకొండటౌన్ : ఏఐసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ లీగల్ సెల్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా హన్మకొండకు చెందిన సీనియర్ న్యాయవాది నల్ల మహాత్మా నియమితులయ్యారు.



ఈ మేరకు ఏఐసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ లీగల్ సెల్ జాతీయ విభాగం కార్యదర్శి విపుల్ మహేశ్వరి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అంకిత భావం, నిబద్ధత, విధేయతకు గుర్తింపుగా ఈ నియామకం జరిగిందని పలువురు న్యాయవాద మిత్రులు మహాత్మాకు అభినందనలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/గోవిందరావుపేట : గోవిందరావుపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ క్షయ బాధితుల రిజిస్టర్‌ను తనిఖీ చేయడం జరిగిందని, ఈ నెలలో జరగబోయే ఏసిఎఫ్ క్యాంప్‌లో నాణ్యమైన తెమడ శాంపుల్స్‌ను ఆశాలు తేవాల్సిందిగా ఆదేశించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ చంద్రకాంత్‌కు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చంద్రకాంత్, స్టాఫ్ నర్స్ పాల్గొన్నారు.

# బీర్లు లేక బోరుమంటున్న మందుబాబులు

## వైన్ షాపుల్లో నోస్టాక్

## ప్రభుత్వంపై నెట్టివేస్తున్న వైన్స్ యజమానులు




ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధి : ములుగు జిల్లా కేంద్రంలోని వైన్స్ షాపులలో గత కొన్ని రోజులుగా చల్లని బీర్లు అందుబాటులో లేక పోవడంతో మందుబాబులు ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఎండ వేడిమిని తట్టుకోలేక చల్లగా బీర్లు తాగుదామని వెళితే ఎప్పుడు లేని విధంగా వైన్స్‌షాపుల ముందు బీర్లు నో స్టాక్ బోర్డు కనబడుతుంది. ఇదిలా ఉండగా వైన్స్ షాపులలో లేని బీర్లు కొన్ని బెల్టుషాపులలో లభ్యం అవుతున్నట్లు సమాచారం.ఎన్నికల కోడ్‌లో బెల్టుషాపులలో మద్యం, బీర్లు అమ్మకాలు కొనసాగించకూడదు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి బెల్టుషాపులకు బీర్లను, మద్యం సరఫరా చేస్తున్న వైన్స్ షాపులపై సంబంధిత ఎక్సైజ్ శాఖ నిఘా వేయడం లేదు. వైన్‌షాపుల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి అదనపు ధరలకు బెల్టుషాపులకు సరఫరా చేస్తూ వైన్స్‌షాపులకు వచ్చే వారికి బీర్లు లేవని చెబుతూ ఎగనామం పెడుతున్నారు. బెల్టుషాపుల ద్వారా వచ్చే అదనపు ఆదాయంపై కన్ను వేసిన వైన్‌షాపుల యజమానులు ముందుగా బెల్టుషాపులకు మాత్రమే సప్లయి చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ములుగు జిల్లా కేంద్రంలోని రెడ్డి వైన్స్ వారిని అడగగా మేము ప్రభుత్వం వద్ద బీర్ల కోసం పెట్టే ఇండెంట్ కంటే చాలా తక్కువ స్టాక్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కేవలం రెండు, మూడు పెట్టెల బీర్లు మాత్రమే ఇస్తున్నారని, దీనితో వెంటనే స్టాక్ అయిపోతుందని తెలిపారు. మేమే ప్రభుత్వాన్ని బీర్లు కావాలని అడుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వైన్‌షాపులలో బీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల అనంతరం అన్ని కష్టాలే



ప్రజాపక్షం/నెక్కొండ : పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కష్టాలు మొదలయితాయని ప్రధమంగా కరెంట్‌తో ప్రారంభమవుతాయని నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మానుకోట భారత రాష్ట్ర సమితి ఎంపి అభ్యర్థి మాలోత్ కవిత ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నెక్కొండ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పెద్దకొరుపోలు గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామానికి ఎనలేని సేవ చేశానని అయిన గ్రామస్తులు గుర్తించకపోవడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తప్పుడు హామీ ఇచ్చిందని మార్పు కోసం ప్రజలు కేసీఆర్‌ను ఓడించారని కానీ రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు వరి పంటకు రూ.500 బోనస్, రైతుబంధు ఎకరానికి రూ.15వేలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ.2500 రెండు లక్షల రుణమాఫీ, కళ్యాణలక్ష్మికి గత ప్రభుత్వం ఇస్తున్న దానికి తోడు ఒక తులం బంగారం ఉపాధిహామీ కూలీలకు రూ.12వేలు సంవత్సరానికి వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.15వేలు, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, ఎంపిపి జాటోతు రమేష్ నాయక్, జడ్పిటిసి సరోజన హరికిషన్, పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, జలగం సంపత్‌రావు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పార్టీ, క్లస్టర్ బాధ్యులు, రైతు సేవా సమితి కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలతో రైతులకు మేలు



ప్రజాపక్షం/కమలాపూర్ : కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామంలో శనివారం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ (బిసిఐ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షా మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసిఐ, మేనేజర్ మహేందర్, సిబ్బంది రాజేందర్ మాట్లాడుతూ... రక్త పరీక్షా ఏ విధంగానో అదే విధంగా నేల తల్లికి మట్టి పరీక్ష అంత అవసరం కాబట్టి రైతులు తప్పకుండా భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల ఆరోగ్య స్థితి ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా నేలలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పోటాషియం వంటి స్థూల పోషకాల స్థాయి తెలుసుకొని వాటి ఫలితాలు ఆధారంగా సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని అన్నారు. శనివారం నిర్వహించిన భూసార పరీక్ష ఫలితాలలో ముఖ్యంగా భాస్వారం నేలలో సాధారణ స్థాయి కంటే ఎక్కువగా ఉందని, దీని వల్ల రానున్న రోజులలో సూక్ష్మ పోషకాల లోపాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతులు కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి వాడుకోవాలని, నేలలో నిక్షిప్తమై ఉన్న భాస్వారం నిల్వలను మొక్కకు అందుబాటులోకి తీసుకురావడానికి భాస్వారం కరిగించే బాక్టీరియా వాడాలని తెలిపారు. ప్రధానంగా నేలలో సేంద్రియ కర్బనం స్థాయి తక్కువగా ఉంది కావున నేలలో పశువుల పెంట, చెరువు మట్టి వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గునిపర్తి గ్రామ రైతులు పాల్గొని భూసార పరీక్షలు చేయించుకొని వెంటనే ఫలితాలు పొందారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది శ్రీనివాస్, రమేష్, మోహన్, రాకేష్, అనిల్ లు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు



ప్రజాపక్షం/హసన్‌పర్తి : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లి గ్రామానికి చెందిన సింగారపు మార్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన పసునూరి సుధీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పోరేటర్ జన్ను శిభారాణి అనిల్‌కుమార్, పైడిపల్లి గ్రామాధ్యక్షుడు అరుణాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

❋ పర్వతగిరిలో...

వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కేవీఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత నర్సింహారెడ్డి అత్తమ్మ వీరమల్ల వీరమ్మ అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల, గ్రామ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/నెక్కొండ : మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కేంద్ర మంత్రి బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మొదటగా భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం గ్రామదేవత బొడ్రాయికి పూజలు నిర్వహించి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామం బయట ఉపాధిహామీ పనుల్లో నిమగ్నమైన కూలీల చెంతకు వెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో రాగానే చేయనున్న గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ బలరాం నాయక్ గెలుపు ఖాయం కానీ మన మెజార్టీ మన మండలం నుండి ఎక్కువగా ఇవ్వాలంటూ రంజిత్‌రెడ్డి కార్యకర్తలకు ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్, జిల్లా ఓబిసి అధ్యక్షుడు రాచకొండ రఘు, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడి పాల్గొన్నారు.

# 70 సంవత్సరాల ప్రజాసేవలో తపాలబిల్ల




ప్రజాపక్షం/నెక్కొండ : 4 మే 1954 సంవత్సరంలో కలకత్తాలో భారత ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా తపాల బిళ్ళను విడుదల చేసింది. ఇప్పటికి 70 సంవత్సరాలు తపాల బిల్లా ప్రజలకు భారతదేశంలో ఎంతో సేవలు అందించింది. ఈ 70 సంవత్సరాల వసంతాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సబ్ పోస్టాఫీస్, సబ్ పోస్టు మేనేజర్ రత్నమాల, అసిస్టెంట్ పోస్ట్ మేనేజర్ తౌఫిక్ అహ్మద్ వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్టు మేనేజర్లు రూపురెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, సాంబరెడ్డి, సుజాత, తపాలా బిల్లా 70 సంవత్సరాల కార్యక్రమాన్ని ఆనందంగా నిర్వహించారు. తపాల బిల్లాతో మొదలైన తపాలా సేవలు వివిధ శాఖలుగా విస్తరించి కొండలు, కోనలు దాటి సుదూర ప్రాంతాలలో శుభ, అశుభ వార్తా సమాచారాన్ని అందించిన ఘనత తపాల బిల్లదని తపాలా బిళ్ళ యావత్ భారతదేశంలో లక్షల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుందని, తపాల బిల్లతో ప్రారంభమై ఎన్నో రంగాలకు ఎన్నో విధాల సేవలు అందించిన తపాల శాఖ అని రత్నమాల అన్నారు.

# అతుల్ కుమార్ అంజాన్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు




ప్రజాపక్షం/హన్మకొండటౌన్ : సీపీఐ జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సీపీఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. హన్మకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో అతుల్ కుమార్ అంజాన్ చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో జన్మించిన అతుల్ కుమార్ విద్యార్థి దశ నుండే విద్యా సమస్యలపై దేశ వ్యాప్తంగా ఉద్యమించారని, అనంతరం సీపీఐ, ఏఐకేఎస్ జాతీయ నాయకులుగా ప్రజల, రైతు సమస్యలపై జరిగిన పోరాటాలలో ముందున్నారని అన్నారు. దేశంలో వామపక్ష మేధావులలో ఒకరైన అతుల్ కుమార్ అంజాన్ మృతి రైతాంగానికి, సీపీఐకి తీరని లోటు అని , ఆయన ఆశయ సాధనకు సీపీఐ కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,నాయకులు బిక్షపతి, కొట్టెపాక రవి,ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్,నాయకులు అంమి సాంబయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు

ప్రజాపక్షం/పాపన్నపేట : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కరెంటు కోతలతో పాటు అనేక సంక్షేమ పథకాలను విస్మరించడంతో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని, బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రమైన పాపన్నపేటలో మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తో కలిసి రోడ్డు కార్నర్ షో నిర్వహించారు. ఈ రోడ్డు కార్నర్ షోకు మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు తరలి రావడంతో నేతాజీ విగ్రహం నుండి మార్కెట్ రోడ్ వరకు పూర్తిగా గులాబీ మయమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రజల బాగోగే లక్ష్యంగా పనిచేశారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు,



కల్యాణ లక్ష్మి, 24 గంటల కరెంట్, రైతు బీమా, మిషన్ భగీరథ తదితర వినూత్న పథకాలను ప్రవేశపెడితే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలుపరచకపోగా ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా విస్మరించిందని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఒక్కటే అమలైతుందని అది కూడా 100 బస్సులు నడిచే చోట 40 బస్సులు నడిపించి ప్రజలను ఇబ్బందులలోకి నెట్టారని ఆమె ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని ఇంత మటుకు ఏ ఒక్కరికి ఇచ్చింది లేదని ఆమె అన్నారు. తమను మెదక్ ఎంపీగా గెలిపిస్తే, నా ఉమ్మడి కుటుంబ ఆస్తి నుంచి రూ. 100 కోట్లతో వెంకటరామ రెడ్డి ట్రస్టు ద్వారా సేవలందిస్తానని వెల్లడించారు. పేద పిల్లలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాల శిక్షణ, యువతకు స్కిల్ డెవలప్మెంట్, మహిళా సాధికారత కోసం కార్యక్రమాలు నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, సోములు సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కుమ్మరి జగన్, ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దళిత సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : మెదక్ పట్టణం మాయా గార్డెన్ లో ఆదివారం నిర్వహిస్తున్న మెదక్ పార్లమెంట్ స్థాయి దళిత సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్లు మాట్లాడుతూ దళిత సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ముఖ్యఅతిథిగా కొల్లార్ (కర్ణాటక) ఎంపీ మునిస్వామి, పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు, పార్లమెంట్ కోఆర్డినేటర్ కొప్పు భాష విచేస్తున్నారని తెలిపారు. కావున దళితులు దళిత మేధావులు, దళిత నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.విలేకరుల సమావేశంలో మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి, మెదక్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు యాదగిరి, దళిత మోర్చా నాయకులు వరప్రసాద్, సురేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి



ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : కేయూ పరిధిలోని డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెళ్ల శరత్ డిమాండ్ చేశారు. సీకెఎం కళాశాల కమిటి సమావేశం నిర్వహించగా ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటి పరిధిలోని డిగ్రీ 2,4,6సెమిస్టర్ పరీక్షలు ఈనెల 06నుంచి 16 వరకు నిర్వహించడానికి అధికారులు షెడ్యూల్డ్ విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నందున విద్యార్థలకు ఇబ్బందులు కలుగుతాయని, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదువుతున్నందున వల్ల ఉస్మానియ పరిధిలోని పరీక్షలు జూన్ రెండవ వారానికి వాయిదా వేశారన్నారు. కావును కేయూ పరిధిలో జరిగే పరీక్షలను సైతం వాయిదా వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు సాగర్, రమేష్, శివ, కుమార్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలతో పబ్బం గడుపుకుంటున్న బిఆర్ఎస్, కాంగ్రెస్

ప్రజాపక్షం/గజ్వేల్ : రాష్ట్రానికి వివిధ అభివృద్ధి పనుల కోసం కేంద్రం రూ.10 లక్షల కోట్లు కేటాయించినట్లు బిజెపి జిల్లా అధికార ప్రతినిది నందన్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సామలపల్లి, మాలపల్లి, రాంసాగర్ పల్లి గ్రామాల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. కాగా రీజనల్ రింగురోడ్డు నిర్మాణంతో తాము నష్టపోతున్నామని, తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు వారి దృష్టికి తెచ్చారు. దీంతో స్పందిస్తూ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లి న్యాయపరంగా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఆయుష్మాన్ భారత్ తో ప్రతి కుటుంబానికి రూ .5 లక్షల



ఉచిత వైద్యం అందించగా, జన్ దన్, ఆధార్, మొబైల్ ద్వారా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఖాతాలలోనే డబ్బులు జమ చేసుకునేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు తీసు కోవడంతోపాటు, 500 ఏండ్ల రామ జన్మభూమి కల సాకారం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్ గౌడ్, మండల బిజేపి మహిళ మోర్చా అధ్యక్షురాలు శృతి, నాయకులు నాగరాజు గౌడ్, ప్రదిప్ గౌడ్, రవీందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి యశ్వంత రెడ్డి, బద్రీనాథ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/నిజాంపేట్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నిజాంపేట మండలం నస్కల్ తోపాటు పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మా గౌడ్, మెట్టు వెంకట్, గుమ్ముల అజయ్, లింగం గౌడ్, సులేమాన్, సాకలి బుర్రయ్య, మంగలి దేవరాజ్, జలంధర్ మద్దికుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చందాలింగయ్య గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




ప్రజాపక్షం/నర్సంపేట : మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన ఆదివాసి ఐక్య సంఘాల అభ్యర్థి అయినా చందా లింగయ్యకు ఎంసిపిఐ(యూ), బిఎల్ఎఫ్ పూర్తి మద్దతు తెలుపుతుందని ఎంసిపిఐ(యూ) పోలిట్‌బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు ఏజెన్సీ గిరిజనులకు స్వయం ప్రతిపత్తి కావాలని,భద్రాచలాన్ని రాజధాని కావాలని, రాష్ట్ర ప్రభుత్వానికి లోబడి గిరిజనులకు స్వయం ప్రతిపత్తి జరిగిన రాష్ట్రం ఏర్పాడాలని, ఓంకార్ ఆశయమేరకు ఎంసిపిఐ(యూ) పార్టీ ఆదివాసులకు మద్దతు తెలియజేస్తుందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి చందా లింగయ్యగెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉంపేదర్, ఎంసిపిఐ(యూ) జిల్లా కమిటీ సభ్యులు దామ సాంబయ్య, జన్ను రమేష్, పొడుగు శ్రీనాథ్, రమణాల లక్ష్మ య్య, నర్సింహారావు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో గులాబీ శ్రేణులు



ప్రజాపక్షం/గజ్వేల్ : మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నెంటూర్, అనంతగిరిపల్లి గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలలు, ప్రజలతో మమేకమై ట్రస్టు ద్వారా ఉచిత విద్య, పేద విద్యార్థులకు కోచింగ్ సెంటర్ల ఏర్పాటు, ఫంక్షన్ హాల్ల నిర్మాణం తదితర వివరించడంతోపాటు ప్రభుత్వం వైఫల్యాలపై చైతన్యం చేశారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డిని గెలిపించి ఢిల్లీలో తెలంగాణ వాదం వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ షాదుల్లా గౌడ్, మాజీ సర్పంచ్ మాదిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు నాగరాజు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్ , మాజీ ఎంపీటీసీ జయరాములు గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మ గణేష్, మహిపాల్ రెడ్డి, కనక రాజు, లింగ కిష్టయ్య, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పోస్టల్ ఓటింగ్

### జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఐదు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి : ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్‌ను నేటి నుంచి ఈ నెల 8వ తేది వరకు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండ సాయంత్రం 5 గంటల వరకు ఆయా ఓటర్లు ఎంచుకున్న నియోజకవర్గం ఓటర్ పెసిలిటేషన్ సెంటర్లోలేదా. అదనపు ఫెసిలిటేషన్ సెంటర్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరుకు ఈ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. సంగారెడ్డి నియోజకర్గంలో సంగారెడ్డిలోని బాలికల జూనియర్ కళాశాలో, పటాన్చెరులో ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని శ్రీశక్తి భవనంలో



జహీరాబాద్‌లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఆందోళ్‌లో ఆర్డీఓ కార్యాలయం నారాయణఖేడ్‌లో గవర్నమెంట్ పాలిటెక్నిక కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీషియన్ సెంటర్లు అదనపు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వీటిని పోస్టల్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు వినియోగించుకోవాలని కోరారు.

## ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ పరామర్శ

ప్రజాపక్షం/గజ్వేల్ : వేలూరు గ్రామానికి చెందిన రాయల మౌనిక (20) ఆత్మహత్య చేసుకోగా, శనివారం బాధిత కుటుంబాన్ని ఎఫ్డిసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్థిక సహాయం అందజేసి మాట్లాడుతూ యువతి యువకులు ఆత్మహత్య చేసుకుని కన్న తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చోద్దని ఆవేదన వ్యక్తం చేశారు. మౌనిక తల్లి దండ్రులకు ధైర్యంగా ఉండాలని చెప్తూ మనోధైర్యాన్ని కల్పించారు. ఇలాంటి పిరికి పనులు చేయవద్దని, ఏదైనా సమస్యల ఉంటే కుటుంబ సభ్యులకు తెలిపి పరిష్కారం చేసుకోవాలని స్పష్టం చేశారు. వేలూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాపిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండలంలోని నస్కల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం రోజున ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వెంకటరామిరెడ్డికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గడిచిన పది సంవత్సరాలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పథకాల గురించి గడపకి తిరుగుతూ గ్రామస్తులకు వివరించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలంటే అధికార పార్టీ నాయకులను ప్రశ్నించే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, యాదవ్, నగేష్, మోహన్‌రెడ్డి, వెంకటస్వామి గౌడ్, మైసయ్య, శ్రీనివాస్, రవి, రమేష్, శ్రీనివాస్, నాని పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల అభ్యున్నతి కెసిఆర్‌తోనే సాధ్యం

ప్రజాపక్షం/గజ్వేల్ : ముదిరాజుల అభ్యున్నతి గులాబీ అధిపతి కేసీఆర్ తోనే సాధ్యపడుతుందని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, నాచగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం ములుగులో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేద్దామని స్పష్టం చేశారు. ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. బిజెపి , కాంగ్రెస్ అభ్యర్థుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, విడిపోతే నష్టపోతామని తెలిపారు. ముదిరాజులకు చెరువులు, కుంటలు, ప్రాజెక్టులలో చేపలు పట్టే హక్కులు కల్పిస్తూ ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి కోకాపేటలో విలువైన 5 ఎకరాల భూమి, రూ.5 కోట్లు కేటాయించిన ఘనత కేసిఆర్ కు దక్కిందని అన్నారు. గతంలో కొన్ని పార్టీలు ముదిరాజ్ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగా వాడుకొని పట్టించుకోకపోగా, అందుకు భిన్నంగా కేసీఆర్ సాహసోపేత నిర్ణయాలతో అట్టడుగున నిలిచిన ముదిరాజుల అభ్యున్నతికి పెద్ద పీట వేసినట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ కు అండగా నిలుద్దామని చెప్పారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 6 లక్షల మత్స్యకార్మిక సభ్యత్వాలు ఇవ్వగా, సబ్సిడీపై టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ అందించి గౌరవంగా బ్రతికేందుకు చొరవ చూపినట్లు చెప్పారు. కులాల పేరిట చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా ముదిరాజులు ఐక్యంగా ఉందామని పేర్కొనగా, మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకయ్య, అశోక్, నాగేష్, కనకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## నీలం మధు విస్తృత ప్రచారం



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు సంగారెడ్డి పట్టణం నాల్సాబ్ గడ్డలో ముస్లిం మైనార్టీలను కలిశారు. మైనార్టీ నాయకులు షఫీ హాఫీజ్ ,అజ్జు మోజీబ్ కుతుబ్ లతో కలిసి టీ తాగారు. నాల్సబ్ గడ్డతో పాటు పట్టణ కేంద్రంలో ఎన్నికలకు సంబందించి వారితో ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులతో ప్రచారం నిర్వహించారు. మైనార్టీలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బబ్బు ,ఫియాజ్, తదితరులు పాల్గొన్నారు. అంతే కాకుండా సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని మస్జీదును ఎం.పి అభ్యర్థి నీలం మధు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థితో ముస్లీం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు మత పెద్దలు పాల్గొన్నారు.

## తండ్రికి మద్దతుగా తనయుడి ప్రచారం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ : మెదక్ పార్లమెంట్ స్థానం నుండి ఎన్నికల బరిలో నిలిచిన వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం బారస నేతలు శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బారసా మండల అధ్యక్షులు పనుగళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జగదేవ్‌పూర్‌లో వెంకట్రాంరెడ్డి తనయుడు భరత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గత పది సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ మీకు అందించిన సేవలను గుర్తించి మెదక్ పార్లమెంటు స్థానం నుండి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వెంకట్రాం రెడ్డి గెలిచిన 30 రోజుల్లోనే రూ. వంద కోట్లతో పేద ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఏక్బాల్,నాయకులు బుధ్ధ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంపై అవినీతి ఆరోపణలు తగదు



ప్రజాపక్షం/భీమదేవరపల్లి : రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్‌పై బిజెపి నాయకురాలు రాణి రుద్రమ చేసిన తప్పుడు అవినీతి ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నావత్ భాస్కర్ నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి, గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, ముస్తఫాపూర్, గొల్లపల్లి, ముత్తారం తదితర గ్రామాలలో కరీంనగర్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటువేయాలని అభ్యర్థించారు. అనంతరం ములుకనూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి నాయకురాలు రాణి రుద్రమ తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిందని, ఆమె పట్ల తమకు గౌరవం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలకు తెగించి కొట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, నాయకులు రమేష్, రాజ్ కుమార్, నాగరాజు, పూర్ణచందర్, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రజల ఆదరణతో బిజెపి గెలుపు ఖాయం



ప్రజాపక్షం/పాపన్నపేట : గ్రామాలలో బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, దీనితో మెదక్ ఎంపీ గా రఘునందన్ రావు గెలుపు ఖాయమని మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో మండల నాయకుడు కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లిన మోదీ పథకాలను ప్రజలు గుర్తు చేస్తున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో ఓటు ఎవరికి వేయాలో నిర్ణయించుకున్నారన్నారు. ఉచిత రేషన్ బియ్యం. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, గ్రామాలలో సిసి రోడ్లు, వీధిలైట్లు, స్మశానవాటికలు, డంపు యార్డులు, ఉపాధి హామీ పనులన్నీ కేంద్ర ప్రభుత్వం చేసినవని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరును సంపాదించి పెట్టిన వ్యక్తి మోదీని మూడోసారి ప్రధానమంత్రి చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బి కొండ రాములు మండల నాయకులు సుంకరి కిష్టయ్య, నరేష్, సత్యం నారాయణ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ : తిగుల్‌లో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం పరామర్శించారు. రెండు బైక్‌లు ఢీ కొన్న సంఘటన మృతి చెందిన వెంకటేశం కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తాము ఎల్లప్పుడు మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం...



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధిసాధ్యం అని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ఉమ్మడి మద్దూరు ధూళిమిట్ట మండలాల నుండి టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బోయిని శ్రీనివాస్‌తోపాటుగా గాగిళ్లాపూర్, సలాక్‌పూర్, బెక్కల్, హనుమత్‌తాండ, మద్దూరు గ్రామాల నుండి దాదాపుగా 500 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పాటుగా పలువురు నాయకులతో జనగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీని నమ్మిరోజులు పోయాయని, తెలంగాణ అభివృద్ధి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్నట్లు బోయిని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల జెడ్పిటీసీ గిరి కొండల్ రెడ్డితో పాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడి జీవన్ రెడ్డి, ఉమ్మడి మద్దూరు, ధూళిమిట్ట మండలాల పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం, కొల సాయిలు, మద్దూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఊట్ల శ్రీదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు, నరహరితండాల్లో జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మీ రమాకాంత్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేసారు. నరహరి తండాలో ఇంటింటికి తిరిగి తండావాసులతో నీటి సమస్యలపై ఆరాతీసారు. గత పదిరోజుల క్రితం నీటి కొరత ఉందని గుర్తించి బోరు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఏలాంటి నీటి సమస్య లేదని తెలిపారు. తండాకు వెళ్లే దారి చుట్టు ఉన్న చెట్లపొదలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ములుకనూరులో డంపింగ్ యార్డును పరిశీలించి సెగ్రిగేషన్ షెడ్డను వాడకంలోకి తీసుకురావాలని, తడిపొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మేజర్ గ్రామ పంచాయితీ కావడంతో డ్రైనేజి సమస్యలు తల్తెకుండా తగిన చర్యలు, రోడ్ల పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయితీ అధికారి వెంట పంచాయితీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ ఉన్నారు.

## కన్నుల పండువగా పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం



ప్రజాపక్షం/కొండపాక : కొండపాక మండల కేంద్రం లోని దుద్దెడ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల కుల దైవం పెద్దమ్మ దేవాలయ ఐదవ వార్షికోత్సవాలు 2వ తేదీ నుండి 4వ తేది వరకు ఘనంగా ఆలయ ఉత్సవ కమిటీ నిర్వహించారు.వార్షికోత్సవ చివరి రోజు అయిన శనివారం రోజున పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య వైభోపేతంగా కళ్యాణం నిర్వహించారు.కళ్యాణ వ్యవహార కర్తలుగా మిద్దెశివకుమార్ దంపతులు, కాటా రమేష్ దంపతులు వ్యవహరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, సాయంత్రం భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.వార్షికోత్సవ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డితో కలిసి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తన వంతు సహాయంగా 10,116 రూపాయలు పెద్దమ్మ దేవాలయం ఉత్సవ కమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి,ఎఫ్ డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బిలేటి రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, భారసా జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బారాస మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఎంపీటీసీ బాలాజీ పాల్గొన్నారు.



## వినోద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

ప్రజాపక్షం/కమలాపూర్ : కమలాపూర్ మండల కేంద్రంతో పాటు దేశరాజుపల్లి, ఉప్పల్, శనిగరం పలు గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలంటే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక అవసరమని ఓటర్లకు వివరించారు. టిఆర్ఎస్ కార్యకర్తలు ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటా తిరుగుతూ ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, పలువురు ఆయా గ్రామాల నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఓటర్ స్లిప్పుల పంపిణీ పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి :** ఓటర్ స్లిప్పుల పంఫిణిని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శుక్రవారం నాడు పరిశీలించారు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధి లోని కింది బజార్ వార్డు నెంబర్ మూడులోని పోలింగ్ స్టేషన్ 80 పరిధిలోని ఓటర్‌స్లిప్ పంఫిణి కార్యక్ర మాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. బీఎల్ఓల ఇంటింటికి తిరిగి ఓటర్ ఇన్ఫర్మేషన్ సభ యలు పంఫిణి చేయాలన్నారు . రాజీకీయ పార్టీల ఓటర్ స్లీప్ పంఫిణిపై సమాచారం అదించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ స్లిప్పులు పంఫిణి చేయరాదన్నారు. వారితో కలిసి ఓటర్ స్లిప్పులు పంఫిణి చేస్తూ ఫోటోలు దిగరాదని, బిఎల్ఓ లకు సూచించారు. ప్రతి ఒక్క ఓటరుకు ఓటర్ స్లిప్పులు పోలింగ్ స్టేషన ఆడ్రస్తో కూడిన వివరాలను ఓటు హక్కు వినియోగం ప్రాధాన్యత స్లిప్పులను పంఫిణి



చేయాలని సూచించారు.

### ప్రతి ఒక్క ఓటరు ఓటింగ్‌లో పాల్గొన్నాలి.

ఓటు హక్కు వినియోగించుకోవడం భారత దేశ పౌరుడిగా ప్రతి ఒక్కరి కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. హోమ్ ఓటింగ్ ఎంపిక చేసుకున్న వ్యక్తులు ఇంటి వద్దనే ఉండి అదికారులకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, కోరారు. 80 సంవత్సరాల పై బడిన వయోవృద్ధులు ,వికలాంగులు పోలింగ్ బూత్ కు వరకు వచ్చి ఓటు వేయలేన ,నడవలేని స్థితిలో ఉన్న వారికి సాక్ష్యం ఆప్ ద్వారా నమోదు చేసుకున్న వారందరికి హోం ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా మిగిలిపోయిన నడవలేన స్థితిలోని వ్యక్తుకతు ఉంటే వారి సాక్ష్యం యాప్‌లో తమ పేరు వివరాలు నమోదు చేస్తే వారిని అదికారులు పోలింగ్ స్టేషణ్ వరకు రవాణా సౌకర్యాం కల్పించి ఓటు వేయించి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హోం ఓటింగ్ కోసం ఎంపిక చేసిన వ్యక్తులు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి , బి.ఎల్.ఓ సూపర్ వైజర్ లు బిఎల్ఓలు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారానికి ఎంపికైన భాస్కరాచారి

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు వెలుగు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2024ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన జాతీయ పురస్కారాలకు గాను ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని తెలుగు వెలుగు జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ ఛైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భాస్కరాచారి వివిధ హోదాల్లో సామాజిక, సాంఘీక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా ఆయనను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## పోలింగ్ స్టేషన్‌లను తనిఖీ చేసిన ఎంసిసి నోడల్ అధికారి ఇ.జోనా

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని ఏంసిసి నోడల్ అధికారి, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇ జోనా అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషను లను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ఈనెల 13వ తారీకున ఉన్నందున 213 పోలింగ్ స్టేషన్‌లో లైటింగ్, మంచి నీటి సరఫరా ఇతర రాత్ర సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అని సంబందిత అధికారులకు చేప్పడం జరిగింది.

## ఘనంగా దుర్గామాత రెండవ వార్షికోత్సవ ఉత్సవాలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** దుర్గామాత రెండవ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా శనివారం రఘునాథపల్లి గ్రామంలోని మహిళలు అంతా కలిసి పోచమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, దుర్గామాత అమ్మవార్లకు అత్యంత భక్తి శ్రద్ధలతో సాయంత్రం మొదలైన ఉత్సవాలు అర్థరాత్రి వరకు డప్పుచప్పుల్లు, శివసత్తుల పూనకాల నడుమ దుర్గామాత ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. తెల్లవారే వరకు ఆలయం వద్ద భక్తులు బైండ్ల పూజారులు, డుబ్బులోళ్లు చెప్పిన కథలు విని భక్తులు తరించారు. ఉదయాన్నే దుర్గామాత ఆలయ పూజారులు గావు పట్టడంతో గ్రామస్థులు కోళ్లు, మేకలు బలిచ్చారు. మధ్యాహ్నం దుర్గామాతకు ప్రతి ఇంటి నుండి మహిళలు ఒడిబియ్యం పోసి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులను అమ్మవారికి చెల్లించుకున్నారు. పాడిపంటలతో పిల్లా పాపలతో చల్లంగా చూడాలని అమ్మవారని గ్రామస్థులు వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని చర్యలు చేపట్టడం జరిగింది.

## కమలం గుర్తుకు ఓటు వేయాలి మోదీకి గెలుపు కానుక అందించాలి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** ఎనిమిదవ తేదీ నా జరిగే భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరుకానున్నారని అందుకు భారీ బహిరంగ సభకు వర్ధన్నపేట మండలం నుండి కార్యకర్తలు నాయకులు పెద్ద మొత్తంలో హాజరుకావాలని బిజెపి పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట రూరల్ మండల కేంద్రం ఇల్లంద గ్రామం లోని పార్టీ కార్యాలయంలో బిజెపి వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన బూత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి మోడీ కి కానుక అందించాలని తెలిపారు. ఎనిమిదవ తేదీ నాడు ప్రధాని నరేంద్ర మోడీ హాజరుకానున్న భారీ బహిరంగ సభకు వర్ధన్నపేట మండలం నుండి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు గెలవడానికి అన్ని రకాలుగా సానుకూల వాతావరణం ఉందన్నారు. ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన మోదీ మోదీ అనే పేరు మారు మ్రోగుతుందని, సామాన్య ప్రజలు సైతం కరోనా సమయంలో మోదీ అందించిన సేవలను కొనియాడుతున్నారని తెలియజేశారు. దేశంలో మోడీ అనుకూల పవనాలు వీస్తున్నాయని,



ముచ్చటగా మూడవసారి మోడీ ప్రధాని కావడం నిర్ధారణ అయిపోయిందని, మన వంతు బాధ్యతగా తన అమ్ముల పొదలోకి నన్ను ఒక బాణంలా పంపే బాధ్యత మీదేనని కార్యకర్తలకు సూచన చేశారు. తన ప్రభుత్వంలోని పార్లమెంటు సభ్యులలో వరంగల్ నుండి రెండు మార్లు టిఆర్ఎస్ అభ్యర్థి ఉన్నప్పటికీ పార్టీలకతీతంగా వరంగల్లో నగరానికి మనం ఊహించని స్థాయిలో నిధులను అందించి వరంగల్ అభివృద్ధికి పాటుపడ్డారని, అలాంటిది తన ప్రతినిధిగా నన్ను ఇక్కడి నుండి పంపిస్తే మనం ఊహించని ఎన్నో రకాల నిధులను మన వరంగల్ ప్రాంతానికి అందించే అవకాశం ఉంటుందనితెలిపారు. ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో వీరితోపాటు వర్ధన్నపేట ఇన్చార్జి కమిటీలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధం నరేష్, నాంపల్లి యాకయ్య, జిల్లా కోశాధికారి వన్నాల వెంకటరమణ, ఇతర జిల్లా రాష్ట్ర ముఖ్య నాయకులు భూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలి



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**ప్రజాపక్షం/రాయపర్తి :** కాంగ్రెస్ ప్రభుత్వానివి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని, వంద రోజుల్లో చేస్తా అన్న హామీలు అమలు కాలేదు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గళం బలంగా పార్లమెంట్లో ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలో తిర్మలాయపల్లి, గన్నారం, మైలారం,రాయపర్తి, జేతురం తండ,మహబూబ్ నగర్, రాగన్న గూడెం, గణేష్ కుంట తండ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే, అందుకే పార్లమెంటులో మన బీఆర్ఎస్ దళం ఉండాలని మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు అన్నారు. మార్పు అనగానే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన్రు. రూ.2500, రూణమాఫీ, రైతు బంధు వచ్చిందా..?మార్పు కావాలని అనుకున్నారు. కానీ ఎస్తోంది. కరెంట్ పోతుందా? నీళ్లకు గోస అయితుందా? కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు అని తెలిపారు. రుణమాఫీకి సంబంధించి ఇప్పుడు దేవుళ్ల మీద ఒట్టేసి కొత్త నాటకం మొదలుపెట్టిండు, కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఎందుకు ఓటు వెయ్యాలి. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి, బిజెపిలో చేరిన ఆరూరి రమేష్ చేసిన మోసానికి ఓటుతో సమాధానం చెప్పాలి అని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులందరూ కంకణ బద్ధులై ఇంటింటి వెళ్లి కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ, మన ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. మారేపల్లి సుధీర్ కుమార్ గారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నరసింహ నాయక్,ఎంపిపి జినుగు అనిమి రెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుఖాయం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ దోపిడీ విధానాలకు పరాకాష్టగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉందన్నారు. బీజేపి, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి పలువురు నాయకులు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకు మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కృషి చేస్తున్నారన్నారు.

## సిపిఐ(ఎం) ఎంపి అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** నిరంతరం ప్రజా సమస్యలపై, వారి హక్కులపై పోరాడే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి కామ్రేడ్ ఎండీ జహంగీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాని కోరుతూ మండలంలోని పోచన్నపేట గ్రామంలో సీపీఎం ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ కష్టజీవుల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే, ఉద్యమాలే ఊపిరిగా ఉండే ఎండీ జాహంగీర్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటి సభ్యులు రావుల రవీందర్‌రెడ్డి, శాఖ కార్యదర్శి మహంకాళి జనార్ధన్, నాయకులు ఎల్లయ్య, కిష్టయ్య, సిద్దులు పాల్గొన్నారు.

## బూరతోటే భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** బూర నర్సన్న ఎంపీగా ఉంటేనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి బేజాడి బీరప్ప అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీజేపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీరప్ప హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలు ఏ విధంగా మోసపోయారో కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మోసపోతున్నారన్నారు.భువనగిరి బీజేపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ ఇంచార్జి హరిగౌడ్, జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు, మండల ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపుకోసం అందరు కలిసి పనిచేయాలి

### ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకోసం కార్యకర్తలందరు కలిసి పనిచేయాలని ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ మండలంలోని పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు 1000 మంది ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూన్సిరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజులలో నియోజకవర్గం రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. కావ్య గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆమె అన్నారు. కొత్తగా చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అందరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ గెలుపుకొరకు కృషి చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కావ్యకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# గ్రామ కఠం, ప్రభుత్వ భూములు పంట కాలువలు స్వాహా



**ప్రజాపక్షం/ గార్ల :** గూడు లేని ఒక నిరుపేద నిలువ నీడ కోసం ప్రభుత్వ భూమిలో చిన్న గుడిసే వేసుకుంటేనే నానా హంగామా చేసి మంది మార్బలంతో దాడులు చేసే అధికారులు, కొందరు ప్రబుద్దులు గ్రామ కంఠం, ప్రభుత్వ భూములను, పంట కాలువలను,సైతం మింగేస్తున్నా నిమ్మకు నీరెత్తనట్టు చోద్యం చూస్తుండంతో రైతులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలోని గార్ల గ్రామ పంచాయతీలో మండల కేంద్రం నుండి పూమ్య తండాకు వెళ్ళే మార్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో ఒక బ్రిక్స్ తయారీ వ్యాపారి గ్రామ కంఠం భూములను,గార్ల పెద్ద చెరువును నుండి పంచాయతీలోని అప్ప సముద్రం చెరువును నింపే సంగళ్ళ తూము ప్రధాన కాలువను, గ్రామంలో 600 ఎకరాలను నీరు అందించే సిమెంటుతో పకడ్బందిగా నిర్మించిన ఊరు మీద కాలువను సదరు వ్యాపారీ జేసిబిలతో ధ్వంసం చేసి ప్రక్కనే ఉన్న తన భూమిలో కలుపు కుంటున్నాడు. ఈ తతంగం అంతా గత కొని సంవత్సరాలుగా జరుగుతున్నా ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు స్పందిచక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ భూములనే కాకుండా పంట కాలువలను ధ్వంసం చేయడంతో ఆందోళన చెందిన ఆయకట్టు రైతులు,పంట కాలువలను పరిరక్షించాలని కోరుతూ స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో పిర్యాదు చేశారు. ఆ రోజు వరకు తవ్వకాలను అధికారు ఆపినా తదుపరి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో రైతులు ఆందోళన చేందుతున్నారు. ఇట్టి విశయం పై స్థానిక తహసీల్దార్ ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు,సిబ్బంది ఎన్నికల విధుల దృశ్యా అందుబాటులో లేమని ప్రస్తుతానికి పనులు నిలిపి వేయించి ఎన్నికల అనంతరం సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేవిన్యూ అధికారికి పిర్యాదు చేసిన రైతులలో కంచర్ల సుదాకర్, తోడేటి శ్రీను ,అవునూరి వీరయ్య, నల్లపాటి మురళి, కత్తి వెంకన్న ,ఆయకట్టు రైతులు పాల్గోన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యవసాయశాఖ అధికారి మృతి



**ప్రజాపక్షం/ఏటూరునాగారం :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన సఫియా హనుమకొండ లో వ్యవసాయ శాఖ అధికారి పనిచేస్తుంది. కాగా మృతురాలు కుటుంబ కలహాలతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఏటూరునాగారము చెందిన రఫీ సమ్మక్కల కూతురు సఫియా మంగపేట మండలం బోర్ నర్సాపురం చెందిన దుర్గం రాంనర్సయ్యతో వివాహమైంది. కాలక్రమేన ఈమెకు వ్యవసాయ శాఖలో ఏవోగా ఉద్యోగం రావడం తో హనుమకొండలోని నివాసం ఉంటుంది. గత రెండు సంవత్సరాల నుండి భార్యాభర్తల మధ్య కలహాలు మొదలైనట్లు తెలిసింది. కలహాలు తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమె భర్త కూడా వ్యవసాయ శాఖలో ఏవోగా పనిచేస్తున్నాడు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## హోం ఓటింగ్ ద్వారా 30 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగం



**ప్రజాపక్షం/ములుగుజిల్లా ప్రతినిధి :** ములుగు జిల్లాలో రెండవ రోజు హోం ఓటింగ్ ద్వారా 30 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని, మొదటి రోజు సంక్షేమ భవన్‌లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా 199 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారని ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ రెండు రోజుల పాటు జరిగిన హోం ఓటింగ్ ప్రక్రియలో ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లు ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంకు వచ్చిన పోస్టల్ బ్యాలెట్‌లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## నాలుగవ రోజు కాంగ్రెస్ ప్రచారం జోరు

**ప్రజాపక్షం/మహముత్తారం :** మండలములోని నేతకానిపల్లి, మహబూబ్ పల్లి గ్రామములో నాలుగవ రోజు కాంగ్రెస్ ప్రచారం వాడవాడలా జోరు సాగుతుంది. శనివారం జడ్పిటిసి లింగమల శారద దుర్గయ్య, ఎంపీపీ రత్నం సుభద్ర సడవాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో రోజుకు ఒక్క గ్రామాన్ని సందర్శించి వాడవాడలా ప్రతి ఇంటింటికి తిరుగుతూ కేంద్రంలో రాహుల్ గాంధీని గెలిపించాలని ప్రచారం జోరు చేస్తున్నారు. ఉదయాన్నే ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తే మనకు అనుకున్న పనులన్నీ జరుగుతాయని పదే పదే చెపుతున్నారు. ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణ మాఫీ అమలు చేయడం జరుగుతుందనీ, శ్రీమతి సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరుగుతుందని,



కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు చేయడం జరుగుతుందని ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగాలు కలిపించడం జరుగుతుందనీ ప్రజలకు క్లుప్తంగా అర్థమయ్యే రీతిలో చేతులు జోడించి చెప్తున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతిరోజు సుమారుగా 100 మందితో ప్రచారం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి పి శ్రీజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని అన్నారు. పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లు, అత్యవసర విధులు నిర్వర్తించే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది జిల్లాలో ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న మొత్తం 2364 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరికి ఓటు హక్కు వినియోగించుకునేలా అప్రమత్తం చేసేందుకు ఎన్నికల కమిషన్ నుండి రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ రావడం జరుగుతుందని తెలిపారు. 7 ద్వారా 16 పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, కలెక్టరేట్ సూపరింటిండెంట్ రాజ్‌ప్రకాష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలో తిమ్మంపేట గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిదులుగా గా యువ నాయకులు దణసరి సూర్య జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య హాజరు కాగా వారి ఆధ్వర్యంలో బిఎస్పి ములుగు అసెంబ్లీ ప్రెసిడెంట్ ఎంపెల్లి వీరాస్వామి మండల అధ్యక్షుడు ఊర్లగొండ మురళి గౌడ్, గ్రామ అధ్యక్షుడు తోటమళ్ళ అబ్రహం, బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి బుచ్చంపేట, తిమ్మంపేట, కొత్తపేట, మల్లూరు నుండి చిన్నపెల్లి నర్సింహారావు బంబోతుల మురళి పూజారి యాకాంతం సామ యుగేందర్, మేరుగు నాగభూషణం కృష్ణచారీ సుధాకర్ రెడ్డి, పగిడిపెల్లి, కొమరయ్య, వీరయ్య, నాలి లక్ష్మిబాబు, ముత్యం కృష్ణ వీరితో పాటు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరింగింది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం రాహుల్ గాంధీని ప్రధాని చెయ్యడమే మా లక్ష్యం అని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గెలించవలసిన అవసరం ఉందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, ఇంచార్జి ఈర్సవడ్ల వెంకన్న, పూజారి సురేందర్ బాబు, ఆక రాధాకృష్ణ, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆది నారాయణ, అయ్యోరి యాణయ్య, చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, పల్లె శోభన్ బాబు, పళ్ళికొండ యాదగిరి, మండల మహిళ అధ్యక్షురాలు శానం నిర్మల, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నపెల్లి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బోడ బొర్రయ్య, మైపా లాలయ్య, కాంతరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ గండ్ర



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని చెల్పూరు, బసవరాజు పల్లి,జంగుపల్లి, గొల్ల పల్లి,ధర్మారావుపేట గ్రామంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కొరకు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు అబద్దాల కాంగ్రెస్ పార్టీకి ఒక చెంపపెట్టు కావాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త తానే అభ్యర్థి అనుకుని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే,ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కాక ముందే ప్రజలు మాకు వ్యతిరేకంగా ఓటు వేశారని,అంటే ఇచ్చిన హామీలు నెరవేర్చుకున్న ప్రభుత్వం సరిగ్గా పనిచేయకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వాళ్లకి భయం కలగాలంటే టిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఈ లోక్సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మెడలు వంచి అమలు చేసేలా ప్రజల సమస్యలపై పోరాడేలా ప్రజల పక్షాన తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు ఈ గెలుపు అవసరమని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి డాక్టర్ సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి డాక్టర్ సుధీర్ కుమార్ ని గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాలు

**ప్రజాపక్షం/ఇనుగుర్తి :** విద్యుత్ వినియోగదారులు భద్రతలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు అని ఇనుగుర్తి ఏఈ శశిధర్ అన్నారు. ఇనుగుర్తి సబ్ స్టేషన్ కార్యాలయంలో భద్రత వారోత్సవాలు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు డివిజన్ వ్యాప్తంగా అందులో ఇనుగుర్తి సబ్స్టేషన్లో భద్రత వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్మికులు భద్రత సూత్రాలు పాటిస్తూ చేయాలని ఎత్తు రాడ్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రైతులు పొలాల్లో కరెంటు వైర్లు తెగి పడినప్పుడు సంబంధిత సిబ్బందికి సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది. దండల మీద బట్టలు ఆరేస్తున్నప్పుడు కరెంటుకు సంబంధించిన వైర్లుకు దూరంగా ఉండాలన్నారు. రైతులు వ్యవసాయ బోర్ల వద్ద నాణ్యమైన విద్యుత్ వైర్లు అతుకులు లేకుండా చూసుకొని ప్రమాదాల నుండి రక్షించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎల్ ఐ రత్నం రాజు, ఎల్ ఎం యశ్వంత్, శ్రీనివాస్, జెఎల్ఎం అంబేద్కర్ వేణు నవీన్ పరమేష్ కట్టర్స్ శంకర్ జామ్లా మరియు యాకన్నా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాఫ్ సెంటర్‌ను సందర్శించి సివిల్ జడ్జి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో సఖి వన్ స్టాఫ్ సెంటర్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్ సందర్శించారు. సఖి సెంటర్‌లో ఉన్న సౌకర్యాల, వసతుల గురించి తెలుసుకోవడం జరిగింది. బాల రక్షభవన్ ద్వారా జిల్లాలో నడుస్తున్న జిల్లా బాలల పరిరక్షణ కార్యాలయం, చైల్డ్ హెల్ప్‌లైన్, బాలల సంక్షేమ సమితి కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సఖి కేంద్రంలో బాధిత మహిళలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. బాలల సంక్షేమ సమితిలో బాలలకు అందుతున్న సేవలు, జిల్లాలో బాలలకు ఉన్నటువంటి సమస్యలు, వస్తున్న కేసుల వివరాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, మేకల మహేందర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, రాచర్ల రాజకుమార్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్, సఖి సెంటర్ అడ్మిన్ లావణ్య, డిసిపియూ సిబ్బంది లీగల్ ప్రొబిషన్ ఆఫీసర్ డి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



## బాబు ఒక దోస వేయ్..



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కేంద్రంలో హౌజింగ్ బోర్డు కాలనీలో టిఫిన్ బండిపై సాదాసీదగా మాజీ మంత్రి హరీష్‌రావు, బిఆర్ఎస్ ఎంపిఅభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిలు టిఫిన్ చేశారు. శనివారం హైదరాబాద్ నుండి భూంపల్లి ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న క్రమంలో సిద్దిపేటలో సాయంత్ర సమయంలో మాజీ మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎంపి అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిలు కారు దిగి టిఫిన్ బండి వద్దకు వెళ్లి బాబు దోస వేయ్ అంటు..అనే సరికి టిఫిన్ సెంటర్ నిర్వాహకులు ఆశ్చర్యానికి గురైనారు. వెంటనే నిర్వాహకులు ప్రక్కన ఉన్న చైర్లో కూర్చోమని చెప్పి దోసేలు వేసి ఇచ్చారు. దీంతో అక్కడ ఉన్న యువత సైతం ం ఆశ్చర్యానికి గుర్యైనారు. రోడ్డు పై వెళ్తున్న యువత అగో హరీష్‌రావు సార్ అని పిలుస్తూ టిఫిన్ చేస్తూ మొబైల్‌లో ఫోటో క్లిక్ మని అనిపించారు. హరీష్‌రావు రావు అంటేనే మాస్. సింప్లిసిటికి మారుపేరు అని మరోసారి నిరర్ధనంగా చూసారు. సిద్దిపేట అంటేనే తన కుటుంబం, ప్రజలే కుటుంబ సభ్యులుగా భావిస్తారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పేదల పార్టీ..

ప్రజాపక్షం/చిట్యాల : బడుగు బలహీన వర్గాల పేదల ఉన్నం తత్వానికి పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అతికే మెజార్టీతో గెలిపించాలని భూపాల పల్లి నియోజకవర్గ ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు ఓట ర్లను అభ్యర్థించారు. శనివారం ఎంఎల్ఏ గండ్ర దొమ్మడి పల్లి చెరువు జాతీయ ఉపాధి హామీ పథకం కింద భూపాలపల్లి మండ లంలోని ఎస్ఎం కొత్తపల్లి, చిట్యాల మండలంలోని దూత్ పల్లి, గోపాలపురం గ్రామాల ప్రజలు జాతీయ ఉపాధి హామీ లో భాగంగా చెరువులో మట్టి పని చేస్తున్న క్రమంలో పార్లమెంటు ఎన్ని కల ప్రచారంలో భాగంగా అక్కడకు సందర్శించి మాట్లాడుతు ఈనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్ల మెంటు ఎంపి అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి గెలి పించాలని, కాంగ్రెస్ పార్టీ అంటే బడుగు బలహీన వర్గాల పేదల పార్టీ అని కేంద్రంలో ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమం త్రిగా చూడాలని దానికి ప్రజలందరి సాయ సహకారాలు ఓటు ద్వారా అందించాలని ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎం ఎల్ ఏ వారిని కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మూల శంకర్ గౌడ్, ఏకు రవీందర్, గన్నారం సదయ్య , పిసరి రాజేష్, దుప్పటి రమేష్, కటికం సదయ్య, ఏకు సుగుణ, బత్తిని సదయ్య, గౌరె సాంబయ్య, తీర్థాల నారాయణ, గౌరె కోటేశ్వర్, ఏకు దేవేం దర్, శ్రీరామోజ్ క్రిష్ణ స్వామి, ఎండి రుక్కుద్దీన్, మూడు గ్రామాల ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్




ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం సిద్దిపేట నియోజక వర్గానికని పొన్నాల ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల డి బ్లాక్‌లో నిర్వహిస్తున్న ఈవిఎం మిషన్ల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా మెదక్ పార్లమెంట్ ఎన్నికల సాధరణ పరిశీలకులు సమీర్ మాదవ్ కుర్కోటి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనుచౌదరిలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అలాగే గజ్వేల్ నియోజక వర్గం లోని సమీకృత కార్యాలయ సముదాయంలో ఎ బ్లాక్‌లో నిర్వహి స్తున్న ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. ఎలక్షన్ కమిషన్ ఆప్ ఇండియామార్గదర్శకాల ప్రకారం కమిషనింగ్ చేసే సిబ్బంది విధులను అత్యంత పారదర్శకతతో నిర్వహించాలన్నారు. ఈవిఎం మిషన్ల కమిషనింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత సీల్ చేయటం ,కంట్రోల్ యూనిట్, బాలెట్ యూనిట్, వివిప్యాడ్ యూనిట్‌లను అనుసందానం చేసి పూర్తి స్థాయిలో చెక్ చేసి సీల్ చేయాలని సూచించారు. అలాగే ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్ చేసే ప్రక్రియ గుర్చి అయానియోజకవర్గా ఏఆర్ఓ లకు కొన్ని సూచనలు చేశారు. పిఓ, ఎపిఓలకు ఈవిఎం మిషన్లు డిస్ట్రిబ్యూషన్లు రోజు వారికి ఎలక్షన్ ప్రక్రియ ఈవిఎం మిషన్ అను సంధానం, మాక్ పోల్ ప్రక్రియ , ఎలక్షన్‌లో ప్రతి ప్రక్రియకు సంబంధించి సర్టిఫికెట్లు నింపే విధానం ఇతరత్రా పూర్తి ప్రక్రియ గుర్చి తెలుపాలని సూచించారు. వీరి వెంట సిద్దిపేట, గజ్వేల్ ఏఆర్ఓలు బన్సిలాల్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటా

### నర్సాపూర్ ఎంఎల్ఎ సునీత లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/కౌడిపల్లి : ఉచిత హామీలతో ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలో సాధిం చినాక మాట తప్పిన కాంగ్రెస్ నాయకులకు ఓట్లతో బుద్ది చెప్పాలని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి పేర్కొన్నారు. కౌడిపల్లి లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వ హించారు అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, 100 కోట్ల నిధితో ట్రస్ట్ ఏర్పాటు చేసి నర్సాపూర్ నియోజక వర్గంలోని పేద విద్యార్థులకు చదువు అందించడంతో పాటు పెళ్లిళ్లకు ఉచితంగా ఫంక్షన్ హాల్ లు అందజేస్తా మన్నారు. ప్రజా జీవితంలో ఉండి కలెక్టర్ గా పనిచేసి ఇక్కడ నియోజకవర్గ ప్రజలకు అనుభవం కలిగిన వ్యక్తిని అని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చే ఆదరణ చూసి కేసీఆర్ నాకు ఎంపీగా అవకాశం ఇచ్చారని తెలి పారు. ఎంపీగా గెలిపిస్తే ప్రజా సేవకునిగా మీ ముందుకు వచ్చి తోడుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి అధికారులకు ప్రజలకు పరిచయం అనుభవం కలిగిన వ్యక్తిని అన్నారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ నేను సాధారణ మహిళను కాదు ఉక్కు మహిళను కార్య కర్తలకు ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన వారికి అండగా నిలబడతానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలి పారు. గత 25 సంవత్సరాలు నుండి నర్సాపూర్ గడ్డపై రాజకీయ అనుభవం కలిగి ఎవరికి భయపడకుండా ప్రజాసేవ చేస్తున్నానని పేర్కొన్నారు. కౌడిపల్లి నర్సా పూర్ అడ్డా టిఆర్ఎస్ గా మార్చాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు మోసపూరిత గ్యారెంటీలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని ఈసారి బిఆర్ ఎస్ నురెట్టింపు మెజారిటీతో బిఆర్ఎస్ కు ఓట్లు వేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలు కార్యకర్తలు భయపడకుండా బిఆర్ఎస్ పార్టీ వైపు ఓట్లు వేసి సేవా కార్యక్రమాలు చేసుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఉంచాల న్నారు. ఎంతమంది నాయకులకు ఇబ్బందులకు గురి చేసినా నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, జడ్పిటిసి కవిత, అమర్ సింగ్, జెడ్పికో ఆప్షన్ నెంబర్ మన్సూర్, మహిపాల్ రెడ్డి చిలిపిచేడ్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్, దుర్గా రెడ్డి, రాష్ట్ర నాయకులు సింగయ్య పల్లి గోపి, మాజీ గంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, కాంతారావు, నైకోటి శ్యాంసుందర్రావు, నై కోటి లింగం, బాన్సువాడ మైపాల్ రెడ్డి, సారా కిషోర్ గౌడ్, కుద్బొద్దీన్ బుర్ర వెంకట్ గౌడ్, చంద్రశేఖర్ గుప్తా, కొండల్ రెడ్డి, సోషల్ మీడియా, కన్వీనర్ ప్రతాప్ గౌడ్, ఎంపిటిసిలు శివయ్య, క్యాదం జ్యోతి రాజు, ప్రవీణ్, నాయకులు వర్రె సుధాకర్, సుధాకర్ వివిఎస్ఎల్ఆర్ యువసేన అధ్యక్షులు మహబూబ్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం



టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం గజ్వేల్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూం రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నాయిని యాదగిరి, గోపాలరావు, సాజిద్ బెగ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంక్షారె డ్డితో కలిసి జగ్గారెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి, గజ్వేల్ ప్రధాన రోడ్డు, మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీల మీదుగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ పదేళ్లపాటు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు నరకం చూపించిన కేసీఆర్ కుటుం బానికి జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బ్రష్టు పట్టించగా, పథకాల పేరుతో రూ లక్షల కోట్లు కెసిఆర్ కుటుంబం, మాజీ మంత్రులు దోచు కున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి శ్రమిస్తున్న కాంగ్రెస్ భవిష్యత్తులో ప్రజలకు మరింతగా మేలు చేసే పథకాలను అమలు చేయనుందని చెప్పారు. పేదింటి బిడ్డ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఇక్కడి నుండి 25 వేల మెజారిటీ రావాలని కోరారు. ఆగస్టు 15వ తేదీలోగా రూ 2 లక్షల పంట రుణమాఫీ చేయనున్నట్లు చెప్పారు. అభి వృద్ది పనుల బాధ్యత తీసుకుంటానని, అలాగే మల్లన్న సాగర్ ముంపు బాధితుల సమస్యలను సిఎం రేవత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, మండల పార్టీ అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టాగౌడ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్ పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి, ఆరోగ్యం, సురక్షితంగా ఉండాలంటే బిజెపి రావాలి




దేశ అభివృద్ధి మోదీ, మెదక్ అభివృద్ధి రఘునందన్‌తో సాధ్యం

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : దేశం సురక్షితంగా,అభి వృద్ధి, ఆరోగ్యం గా ఉండాలంటే మోడీ ప్రధాని కావాలని తెలంగాణ మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ మేధావుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ తమిళ సై మాట్లాడుతూ తెలంగాణ ప్రజ లంటే చాలా ఇష్టమని, అందరూ ఆరోగ్యంగా సంతో షంగా ఉండాలని కోరారు. మోడీ ప్రధాని కావాలంటే మెదక్ పార్లమెంట్ లో రఘునందన్ రావును ఎంపిగా గెలిపించుకోవాలని అన్నారు. దేశంలో సుపరిపాలన అందించాలన్నా, పేదరికం, అవినీతిని నిర్మూలించా లన్నా బలమైన ప్రధాని అవసరమన్నారు. కాంగ్రెస్ కు ఓటేసినా, బీఆర్ఎస్ కు ఓటేసినా ఎవరు ప్రధాని అవు తారనే విషయం తెలియదని ఎద్దేవా చేశారు. కానీ బిజె పికి ఓటేస్తే మాత్రం మోడీ ప్రధానిగా ఉంటారన్నారు. కమలం గుర్తుకు ఓటేసి మోడీని ప్రధాని చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మహిళలంటే గౌరవం లేదని మండిపడ్డారు. నేను గవ ర్నర్ గా సమయంలో తెలంగాణ ప్రభుత్వం అవహేళన చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలం దరూ నన్ను చాలా గౌరవించారని అని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మెదక్ పార్లమెంట్ పరిధిలోని బిజెపి ముఖ్య నాయకులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అమర్, సంగమే శ్వర్, మోహన్ రెడ్డి, పంజా విజయ్ కుమార్, సుభాష్ గౌడ్, కనకయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నాయిని ప్రసాద్, బెండే వీణ, ఎంఎల్ఎన్ రెడ్డి, రాము, విజయ్ కుమార్,మధు గడ్డం కాశినాథ్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి : సాధారణ ఎన్నికలు 2024, నియమావళి అమలులో భాగంగా శని వారం ఆర్డిఓ మెదక్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి/అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, తన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్దతిలో ఓటు హక్కు విని యోగించుకున్నారు. వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు ను వినియో గించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లా 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, మే 13న ఓటర్లు, తమకు కేటయించిన పోలింగ్ కేంద్రాల్లో కి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

## ఆరున బసవేశ్వర విగ్రహావిష్కరణ

ప్రజాపక్షం/రేగోడ : విశ్వ గురు మహాత్మ బసవే శ్వర విగ్రహని ఈనెల 6న రేగోడు బసవేశ్వర చౌక్ వద్ద నూతన విగ్రహా ఆవిష్కరణ చేయడం జరుగు తుందని వీరశైవ లింగాయతులు తెలిపారు. ఈ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి బిచ్కుంద పీఠా ధిపతి సోమలింగ శివాచార్య మహారాజ్, బాల్ కి బసవ కళ్యాణ్ పీఠాధిపతి హాజరుకానున్నట్లు తెలి పారు. 6న ఉదయం బసవేశ్వరుని శోభయాత్ర అనంతరం విగ్రహా ఆవిష్కరణ ఉంటుందని భక్తులు ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

ప్రజాపక్షం/మెదక్/రామాయంపేట : ప్రజా స్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాదాన్యం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని మెదక్ జిల్లా ఎస్పి డాక్టర్ బాలస్వామి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయంలో శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎస్పి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్బంగా బాలుర జూనియర్ కాళాశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం కేంద్రాన్ని సందర్శించి అక్కడ విదులు నిర్వహి స్తున్న భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సంబం దిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, మెదక్ డిఎస్పి రాజేష్, తహశీల్దార్ శ్రీనివాస్‌తో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.